బంజారాహిల్స్ : నందినగర్ అంజనేయ స్వామి ఆలయంలో సీతారాములకు పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

శంషాబాద్ రూరల్ : అమ్మపల్లి దేవాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులు

కమనీయం.. సీతారాముల కల్యాణం

• వాడవాడలా శ్రీరామనవమి వేడుకలు

ఆకాశపందిళ్లు.. భూలోక సందళ్లుగా సీతారాముల కల్యాణం ఆదివారం కన్నుల పండువగా జరిగింది. శ్రీరామ నవమిని పురస్కరించుకుని రామాంజనేయ ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో రామాలయాల్లో పండితులు వేదమంత్రోచ్చరణలతో సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం, వడపప్ప పానకం పంపిణీ చేశారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు సీతారాముల కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

బంజారాహిల్స్ : ఎన్‌బీటీ నగర్‌లో సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొన్న జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి దంపతులు, చిత్రంలో కే. కేశవరావు

మైలార్‌దేవ్‌పల్లి : రాంబాగ్ సీతారామచంద్ర స్వామి ఆలయంలో కల్యాణంలో పాల్గొన్న బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి తదితరులు

శంషాబాద్ రూరల్ : నర్కూడ అమ్మపల్లి దేవాలయంలో కల్యాణంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ తన్వీరాజు

బంజారాహిల్స్ : వినాయక్‌నగర్ పర్వతాంజనేయ స్వామి ఆలయంలో సీతారామ కల్యాణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు

బంజారాహిల్స్ : ఎమ్మెల్సీ కవితతో బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి తదితరులు

మణికొండ : గండిపేటలోని విల్లాగ్రీన్స్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన సీతారాములు కల్యాణానికి హాజరైన భక్తులు, వివిధ పార్టీల నాయకులు



మణికొండ : ఖానాపురంలో శ్రీరామనవమి వేడుకలు

శంషాబాద్ రూరల్ : సుల్తాన్‌పల్లిలో సీతారాములను వేదిక వద్దకు తీసుకువస్తున్న మాజీ సర్పంచ్ దండు ఇస్తారి దంపతులు

వెంగళరావునగర్ : కల్యాణంలో పాల్గొన్న రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ పి.రాధరెడ్డి , రవిశేఖర్‌రెడ్డి దంపతులు

ఖైరతాబాద్ : రాజ్‌నగర్‌లో శ్రీరామనవమి వేడుకలు

బండ్లగూడ : రాజేంద్రనగర్‌లో జరిగిన సీతారామ కల్యాణంలో పాల్గొన్న భక్తులు

హిమాయత్ నగర్ : నారాయణగూడ సాయిబాబా ఆలయంలో జరిగిన కల్యాణంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ హేమలతయాదవ్

ఎర్రగడ్డ : బోరబండలో సీతారాముల కల్యాణానికి విచ్చేసిన భక్తులు

జూబ్లీహిల్స్ : శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న నవీన్ యాదవ్ తదితరులు

ఖైరతాబాద్ : ప్రేమ్‌నగర్‌లో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

జూబ్లీహిల్స్ : రహమత్‌నగర్ డివిజన్ ఎస్‌పీఆర్ హిల్స్‌లో సీతారాముల కల్యాణం జరిపిస్తున్న కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి దంపతులు, హాజరైన ప్రజలు

ఖైరతాబాద్ : శ్రీనివాస్‌నగర్‌కాలనీలో కల్యాణ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గోవర్ధన్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గజ్జెల ఆనంద్

బంజారాహిల్స్ : గౌరీశంకర్ కాలనీలో కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు, తిలకిస్తున్న భక్తులు



శంషాబాద్ రూరల్ : పెద్దషాపూర్ గ్రామంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎంపీపీ ఎల్లయ్య, తదితరులు

మైలార్‌దేవ్‌పల్లి :బాబుల్‌రెడ్డినగర్‌లో కల్యాణానికి సీతారాముల విగ్రహాలను తీసుకెళ్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్ తదితరులు



బండ్లగూడ : కిస్మత్‌పురాలో సీతారామ కల్యాణం అనంతరం స్వామివారి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులు



మణికొండ మున్సిపాలిటీలో..

అందుబాటులో నూతన ఆముదం విత్తనాలు

- వర్షాభావ పరిస్థితుల్లోనూ అధిక దిగుబడులు
- ఐసీఏఆర్ డైరెక్టర్ డాక్టర్ మాథూర్

నూతన ఆముదం విత్తనాన్ని విడుదల చేస్తున్న డాక్టర్ మాథూర్ తదితరులు

వ్యవసాయయూనివర్సిటీ(హైదరాబాద్), ఏప్రిల్ 7: బెట్టను తట్టుకునే ఆముదం విత్తనం అందుబాటులోకి వచ్చిందని భారతీయ నూనె గింజల పరిశోధన సంస్థ(ఐసీఏఆర్) డైరెక్టర్ డాక్టర్ మాథూర్ తెలిపారు. ఆదివారం డాక్టర్‌మాథూర్ తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా లేనప్పటికీ ఇతర పంటల కన్నా అధికంగా బెట్టను తట్టుకొని, అధిక దిగుబడులను ఇచ్చే ఆముదము ఐసీహెచ్-5 అందుబాటులోకి వచ్చిందని, సద్వినియోగపరచుకోవాలని సూచించారు. దేశంలోని తమ సంస్థ పరిధిలోని ఉప కార్యాలయాల్లో, వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో, వ్యవసాయ అధికారుల కార్యాలయాల్లో అందుబాటులో ఉంటుందని ఆయన సూచించారు. ఇకపై దక్షిణ భారతదేశ రైతులు దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు. సకాలంలో వర్షాలు పడకున్నా కొంత బెట్టను తట్టుకొని ఐసీహెచ్-5 రకం ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్ల వరకు దిగుబడి ఇస్తుందన్నారు. అధునాతన టెక్నాలజీతో వచ్చిన ఈ సీడ్‌కు పురుగుమందులు అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. బ్రీడింగ్ విభాగం సీనియర్ శాస్త్రవేత్త మంజునాథ్ ఈ విత్తనాన్ని విడుదల చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్ సురేశ్, తదితర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వాలు

ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఈటీ నరసింహ

హిమాయత్ నగర్,ఏప్రిల్ 6: రాజ్యాంగం మౌలిక పునాదులుగా ఉన్న ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, లౌకికతత్వాన్ని కాపాడుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఈటీ నరసింహ, నగర కార్యదర్శి ఎస్ ఛాయదేవి అన్నారు. ఆదివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్ రెడ్డి భవన్‌లో సీపీఐ నగర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, రాజకీయ ప్రయో జనాల కోసమే పని చేస్తున్నాయని మండి పడ్డారు. నగరంలోని ప్రతిబస్తీ, కాల నీలలో పాద యాత్రలు చేసి ప్రజల సమస్య లను తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి పార్టీ శ్రేణులు తీసుకు వెళ్లాలని సూచించారు. ఈ నెల 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్య దర్శులు కమతం యాదగిరి, బి. స్టాలిన్, కార్యవర్గ సభ్యులు ఎం. నరసింహ, జి.చంద్రమోహన్ గౌడ్,ఎన్.శ్రీకాంత్,చందూనాయక్, సలీం, నళిని, కాంపల్లి శ్రీనివాస్,శంషుద్దీన్, సలీమ్, ఒమర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రెజ్లింగ్ పోటీల్లో ఖానాపూర్ వాసికి స్వర్ణం

- జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన రవికాంత్

మణికొండ, ఏప్రిల్ 6 : హైదరాబాద్ జిల్లా ఆర్చర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రెజ్లింగ్ పోటీల్లో నార్సింగ్ మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామానికి చెందిన మాచర్ల రవికాంత్ అండర్-20 విభాగంలో స్వర్ణ పతకం సాధించాడు. 74 కేజీల విభాగంలో రవికాంత్ స్వర్ణ పతకాన్ని సాధించి రాజస్థాన్ కోటాలో ఈనెల 20న జరిగే జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో తలపడనున్నట్లు నిర్వాహకులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో రంగారెడ్డి జిల్లా నుంచి అండర్-15, 17 పోటీల్లో రవికాంత్ స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులు రవికాంతం ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. అంతర్జాతీయ పోటీల్లోనూ రవికాంత్ స్వర్ణ పతకం సాధిస్తాడని ఆయన తండ్రి మాచర్ల రాజు, వస్తాద్ రమేశ్ ధీమా వ్యక్తం చేశారు.

నేడు జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్

వ్యవసాయ యూనివర్సిటీ (హైదరాబాద్), ఏప్రిల్ 6: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ యూనివర్సిటీ క్రీడా మైదానంలో సోమవారం రాజేంద్రనగర్ జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ జరగనున్నది. అంతేకాకుండా జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు క్రికెట్‌తో పాటు క్విజ్, మ్యూజికల్ చైర్స్, కోకో, వాలీబాల్, రన్నింగ్, వ్యాసరచన, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నారు. ఆదివారం క్రీడల బ్రోచర్‌ను విడుదల చేశారు. ఫ్రెండ్స్ క్రికెట్ అసోసియేషన్ పేరుతో టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు సీనియర్ పాత్రికేయులు తెలిపారు. ముఖ్య అతిథులుగా సీనియర్ పాత్రికేయులు మ్యాడం మధుసూదన్, మురళీధర్, అమరనాథ్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. పాత్రికేయులు మేకల దామోదర్‌రెడ్డి, అంజయ్య గుప్తా, కరుణాకర్, భీమయ్య, ప్రేమ్‌రాజ్, బాబురావు, బాలసుబ్రమణ్యం, యాదగిరి, సుదర్శన్‌గౌడ్ సహకరించారు.

శంషాబాద్‌లో మజ్జిగ కేంద్రం ప్రారంభం

శంషాబాద్‌లో మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అందిస్తున్న సామాజికవేత్త సిద్ధరెడ్డి, సినీనటుడు ఇంద్రసేన

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 6 : శంషాబాద్ ఆర్టీసీ బస్‌స్టాండ్ సమీపంలో ఆదివారం సామాజికవేత్త సిద్ధరెడ్డి ఉచిత తాగునీరు, మజ్జిగ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. గత నాలుగేండ్లుగా వేసవిలో మజ్జిగ, తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు సహాయం చేయడం కోసం తన తల్లి ఆశీర్వాదంతో ముందుకు వచ్చినట్లు చెప్పారు. సినీనటుడు ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

'యువ వికాసం' దరఖాస్తులను పకడ్బందీగా చేపట్టాలి

జూబ్లీహిల్స్,ఏప్రిల్ 6: రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణను పకడ్బందీగా చేపట్టాలని ఖైరతాబాద్ తాసీల్దార్, రాజీవ్ యువ వికాసం కమిటీ కన్వీనర్ నయూముద్దీన్ అధికారులకు సూచించారు. ఆదివారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకంపై కమిటీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ పథకానికి జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయాల్లో నేరుగా దరఖాస్తులతో పాటు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారి ధ్రువపత్రాలు కూడా స్వీకరించాలని సూచించారు. సమావేశంలో యూసుఫ్‌గూడ సర్కిల్ యూసీడీ, డీపీఓ వెంకటకిషన్‌రావుతోపాటు వివిధ సర్కిళ్ల అధికారులు, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 6: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ పైడినాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 4న ఉందాసాగర్ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి పడి ఉన్నాడని స్థానికులు సమాచారం అందించారన్నారు. సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా సుమారు 35 ఏండ్ల వ్యక్తి చనిపోయి ఉన్నాడన్నారు. శరీరం పూర్తిగా కుళ్లిపోయి గుర్తించలేకుండా ఉందన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు పేర్కొన్నారు. మృతుడి సంబంధీకులు తమను సంప్రదించాలని సూచించారు.